## తప్పులను ప్రజాపాలన సేవ కేంద్రాల్లో సరి చేసుకోవాలి : కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఏవైనా తప్పులు దొర్లినట్లు అయితే ప్రజాపాలన సేవ కేంద్రాల్లో సరి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలి పారు. ప్రజాపాలన సేవ కేంద్రాలను మండల కేంద్రాల్లోని ఎంపిడివో కార్యాలయంలో ,మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అర్హులందరికి సంక్షేమ పథకాలు అందాలనే లక్ష్యంతో వివిధ పథకాలకు ప్రజాపాలనలో అర్జీదారులు దరఖాస్తుల్లో తప్పులు పూరించిన యెడల లబ్ధి పొందకుండా ఉన్నారని ఆయన తెలిపారు.అర్హులైన లబ్ధిదారులకు ఇలాంటి ఇబ్బంది కలగకుండా ప్రజాపాలన పథకాల ద్వారా లబ్ధి పొందెందుకు వీలుగా తప్పులను సరి చేసేందుకు ప్రజాపాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.గృహజ్యోతి కింద విద్యుత్ బిల్లు,గ్యాస్ సిలిండర్‌కు ప్రభుత్వం నిర్దేశించిన విధంగా అందనట్లు అయితే రేషన్ కార్డు,విద్యుత్ బిల్లు,కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు,ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న రసీదుతో పాటు ప్రజాపాల సేవ కేంద్రాల వద్దకు వెళ్లి తమ దరఖాస్తులో ఉన్న తప్పులను సరి చేసుకొని అర్హులైన అర్జీదారులు ప్రజాపాలన పథకాల ఫలితాలను పొందవచ్చునని కలెక్టర్ తెలిపారు.




## ప్రభుత్వ అనుమతిలేని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు
### మండల విద్యాధికారి రాంరెడ్డి

**కొడంగల్, జూన్ 20ప్రభాతవార్త** ప్రభుత్వ అనుమతి పత్రాలు లేకుండా నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తప్పవని కొడంగల్,బొంరాస్‌పేట్,దుద్యాల మండలాల విద్యాధికారి రాంరెడ్డి అన్నారు.గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతు కొడంగల్,బొంరాస్‌పేట్,దుదా ్యల మండలాల పరిధిలోని ప్రైవేట్ పాఠశాల యాజమాన్య ప్రతినిధులు,పాఠశాలల కరస్పాండెంట్‌లు ఖచ్చితంగా ప్రభుత్వ అనుమతి పత్రాలు తీసుకోవాలని సూచించారు.అలాగే మీ పాఠశాలల్లో ప్రభుత్వ నియమాలకు లోబడి ఫీజులు వసూలు చేయాలన్నారు.పాఠశాలలో్ల ప్రభుత్వ నియమాలను అనుసరించి సదుపాయాలు కల్గి ఉండాలని,ఎట్టి పరిస్థితుల్లోను పాఠ్య పుస్తకాలు,స్టడీ మెటీరియల్,దుస్తులు,నోటు పుస్తకాలు తదితర సామాగ్రి పాఠశాలల్లో విక్రయించరాదన్నారు.ప్రభుత్వ అనుమతి పత్రాలు లేకుండా నిర్వహిస్తున్న పాఠశాలలపై చటటపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని,ఇందుకుగాను అన్ని పాఠశాలల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలకు లోబడి పాఠశాలలను నిర్వహించాలని సూచించారు.


ఎస్పీ కోటిరెడ్డి వీడ్కోలు పలుకుతున్న పోలీస్ అధికారులు

## ఎస్పీ కోటిరెడ్డికి ఘనంగా వీడ్కోలు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** జిల్లా ఎస్పీగా విధులు నిర్వహించిన ఇటీవల మేడ్చల్ డిసిపిగా బదిలీ అయినా జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి గురువారం జిల్లా నుండి రిలీవ్ అవ్వడం జరిగింది.జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీకి వీడ్కోలు కార్యక్రమం పోలీస్ కావాతుతో పూల వర్షంతో ఘనంగా నిర్వహించారు.ముందుగా జిల్లా ఎస్పీకి పోలీస్ కవాతు ద్వారా గౌరవ వందనం ఇవ్వడం జరిగింది.అనంతరం ఎస్పీ కోటిరెడ్డి మాట్లాడుతూ...జిల్లాలో రిపోర్ట్ చేసినప్పటి నుండి ఇప్పటి వరకు ఎలాంటి శాంతిభద్రత సమస్యలు రాకుండా పనిచేయడం జరిగింది.జిల్లాలోని హోం గార్డ్ అధికారి నుండి పై స్థాయి అధికారి వరకు ప్రతి ఒక్కరు కలిసి,సమయస్ఫూర్తితో పని చేయడం వలన జిల్లాలో ఎలాంటి శాంతి భద్రతల సమస్యలు లేకుండా పని చేయడం,జిల్లా పోలీస్ అధికారులు ఎస్పీపైన పెట్టుకున్న నమ్మకాన్ని,చూపిన అభిమానాన్ని ముద్దున్ని అయినాను అని ఎస్పీ తెలిపారు.ఇక ముందు పోలీస్ అధికారులు అందరూ కలిసి మెలసి పని చేయాలని,ఎక్కడికి వెళ్లిన వికారాబాద్ జిల్లాలో పని చేయడం చాలా గౌరవంగా ఉందని తెలిపారు.ఇన్ని రోజులు జిల్లా పోలీస్ డిపార్ట్‌మెంట్‌కు సహకరించిన జిల్లా ప్రజలు,ప్రజాప్రతినిధులు ,పోలీస్ ఉన్నత అధికారులు,జిల్లా పోలీస్ డిపార్ట్‌మెంట్ ,జిల్లాలోని ఇతర శాఖల అధికారులు,జిల్లా మీడియ మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం జిల్లాలోని పోలీస్ అధికారులు,సిబ్బంది అందరూ ఎస్పీ పైన జిల్లా కార్యాలయం నుండి ఎన్నెపల్లి ఎక్స్ రోడ్డు వరకు పూలవర్షం కురిపించి ఘనంగా వీడ్కోలు పలకడం జరిగింది.జిల్లా ఎస్పీ సేవలకు అభినందిస్తూ పలువురు ప్రజలు ఎన్నెపల్లి ఎక్స్ రోడ్డులో సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి,డిటిసి అదనపు ఎస్పీ మురళీధర్ రావు,వికారాబాద్ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి,పరిగి డిఎస్పీ కరుణసాగర్ రెడ్డి,తాండూర్ డిఎస్పీ బాలకృష్ణ రెడ్డి, ఇన్స్‌పెక్టర్‌లు, సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌లు,జిల్లాలోని ఎస్‌హెచ్‌ఓలు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ప్లాటు ఆక్రమించిన వ్యక్తిపై కేసు నమోదు

**ఘట్‌కేసర్ రూరల్, జూన్ 20, ప్రభాత వార్త:** ప్లాటు స్థలం ఆక్రమణకు పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు అయిన సంఘటన పోచారం ఐటీసీ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. సంఘటన వివరాలు పోచారం ఐటీసీ పోలీసుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. పోచారం మున్సి పల్ అన్నోజిగూడకు చెందిన రాధారపు జ్యోతి సర్వేనెంబరు 58లో గల ప్లాటు నెంబరు 56 దాదాపు 150 గజాల స్థలాన్ని 2011లో కొనుగోలు చేశారు. వీరి ప్రక్కనే గల వేణుగోపాల్ యాదవ్ అనే వ్యక్తి తన స్థలాన్ని అక్రమించి కబ్జాకు పాల్పడినట్లు బాధితురాలు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసిందని పోలీసులు తెలిపారు. ఇదేమిటని అడిగితే తనతో పాటు తన భర్తను బెదిరింపులకు పాల్పడుతున్నట్లు బాధితురాలు పేర్కొంది. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు విచారణ చేపట్టిన పోలీసులు ప్లాటు స్థలం అక్రమణకు పాల్పడిన సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

### క్రీడా పాఠశాలల్లో నాల్గవ తరగతిలో
## విద్యార్థుల ప్రవేశాలకు పోటీలు
### మేడ్చల్ జిల్లా యువజన,క్రీడల అధికారి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 20, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలల్లో 4వ తరగతిలో ప్రవేశం కొరకు మూడు విడతలుగా ఎంపికలు మండల, జిల్లా, రాష్ట్రస్థాయిల్లో నిర్వహించటం జరుగుతుందని మేడ్చల్ జిల్లా యువజన, క్రీడల అధికారి పేర్కొన్నారు. రాష్ట్ర సంబంధిత అధికారుల ఆదేశాల మేరకు మూడు విడతలుగా ఎంపికలు నిర్వహించటం జరుగుతుందన్నారు. మండల స్థాయిలో ఎంఇఓలు విద్యార్థులకు ఎంపిక పోటీలు నిర్వహించటం జరుగుతుందన్నారు. ఆ తరువాత జిల్లా స్థాయిలో, ఆ తరువాత రాష్ట్ర స్థాయిలో విద్యార్థులకు ఎంపిక కు పోటీలు నిర్వహించటం జరుగుతుందన్నారు. హకీంపేట్, అదిలాబాద్, కరీంనగర్‌లలో ఉన్న తెలంగాణ క్రీడా పాఠశాలల్లో 4వ తరగతిలో విద్యార్థుల ప్రవేశం కొరకు ఎంపికలు ఈ నెల 21నుంచి 25వ తేదీ వరకు అన్ని మండల స్థాయిలో ఎంపికలు నిర్వహించటం జరుగుతుందన్నారు. బాల బాలికలకు ఆయా మండలాల్లో ఎంఇఓలు ఎంపికకు తేదీలు ఖరారు చేస్తారని, ఆ తరువాత జిల్లా స్థాయిలో హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్ లో పోటీలు జరుగనున్నట్లు తెలిపారు. ఆ తరు వాత రాష్ట్ర స్థాయిలో ఎంపికకు పోటీలు నిర్వహిస్తారన్నారు. 4వ తరగతిలో ప్రవేశం కొరకు విద్యార్థులు 8నుంచి 9సంవత్సరాల మధ్య వయస్సు 01-09-2015నుంచి 31-08-2016మధ్య జన్మించి ఉన్న వారు అర్హులని అన్నారు. విద్యా ర్థులు చదువుతున్న పాఠశాల నుంచి వయస్సు, విద్యార్హత తీసుకోవాలన్నారు. మండల తహసీల్దార్ లేదా మున్సిపాల్టీ నుంచి పుట్టిన తేదీ సర్టిఫికెట్ ధృవీకరణ సర్టిఫికెట్స్ ఉండాలన్నారు. 3వ తరగతి ప్రోగ్రస్ రిపోర్టు ఉండాలని అన్నారు. ఆదార్‌కార్డు జిరాక్స్, పాస్‌పోర్టు సైజు 5పోటోలు ఉం డాలన్నారు. మరిన్ని వివరాలకు మేడ్చల్ జిల్లా యువజన, క్రీడల అధికారిని, మండల విద్యా అధికారిల (ఎంఇఓ)ను సంప్రదించవచ్చు.

**నేడు అంతర్జాతీయ యోగ దినోత్సవం.. మాజీ ఎమ్మెల్సీ రాక**

**ఘట్‌కేసర్, జూన్ 20, ప్రభాతవార్త:** శుక్రవారం 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ బిజెపి అధ్యక్షులు విప్పర్ల హనుమాన్ తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్ మాధవరెడ్డి వంతెన పక్కన పటేల్‌నగర్‌లోని ఆర్యవైశ్య శ్రీవాసవీ కళ్యాణ మండపంలో ఉదయం 6:30 గంటల నుంచి 7:30 గంటల వరకు జరిగే కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు, యోగచైతన్య సంస్థ అధ్యక్షులు యోగాచార్యులు టిఎల్ నరసింహరావులు పాల్గొని యోగాసనాలు చేయించి అవగాహన కల్పిస్తారని తెలిపారు.

# చదువుతోనే సమాజంలో సమూల మార్పులు


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**కొడంగల్, జూన్ 20ప్రభాతవార్త** చదువు వల్లనే సమాజంలో సమూల మార్పులు సాధ్యమని, చదువును అందించే బడిని గుడిలా భావించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం కొడంగల్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ బాలికల,బాలుర ఉన్నత పాఠశాలలను జిల్లా కలెక్టర్ సందర్శించారు.ఇందులో భాగంగా బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు యూనిఫామ్,పాఠ్య పుస్తకాలను కలెక్టర్ అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతు చదువును అందించే బడిని గుడిలాగా భావించి విద్యార్థులు శ్రద్ధ, క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని కలెక్టర్ తెలిపారు. విద్య వల్లనే దేశ భవిష్యత్తును మార్చగలమన్న మాజీ రాష్ట్రపతి దివంగత అబ్దుల్ కలాం వాఖ్యలను కలెక్టర్ గుర్తు చేశారు.మహనీయుల ఆదర్శాలను పరిగణలోకి తీసుకొని తమ భవిష్యత్తును మార్చుకునే దిశగా విద్యార్థులు సంసిద్ధం కావాలని కలెక్టర్ అన్నారు.ఆరోగ్యవంతమైన పిల్లల కోసం అల్బెండజోల్ మాత్రలను 19 సంవత్సరాలోపు ఉన్న వారందరికి నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేయాలని కలెక్టర్ తెలిపారు. నులిపురుగుల వల్ల పిల్లల్లో ఎదుగుదల లోపించడం మందబుద్ధి,రక్తహీనత,చదువుపై ఏకాగ్రత కోల్పోవడం వంటి రుత్మతలకు వారు లోనవుతారని వీటిని నివారించేందుకు ప్రభుత్వం ప్రతి ఏడాది రెండు పర్యాయాలు నులి పురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేయిస్తుందని,ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని వసతి గృహాలు,విద్యాసంస్థలు,అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలబాలికల సంఖ్యకు అనుగుణంగా ప్రతి ఒక్కరికి అల్బెండజోల్ మాత్రలు పంపిణీ జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరుపాలని సూచించారు.తల్లిదండ్రులు తమ పిల్లలకు అలె ్బండజోల్ మాత్రలు వేయించేలా అవగాహన కల్పించాలని, ఎఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వసతి గృహాల్లో, గురుకులాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలందరికి అల్బెండజోల్ మాత్రలు వేయాలని సూచించారు.అనంతరం అమ్మ ఆదర్శ పాఠశాలల కింద మంజూరైన పనులను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పర్యవేక్షించి పరిశీలించారు.పాఠశాలల్లో చేపడుతున్న పనులను నాణ్యతతో కూడుకొని ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.పాఠశాలల పరిసరాలను పరిశు భ్రంగా ఉండేలా అదేవిధంగా పాఠశాలల ఆవరణలో పిచ్చి మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. కలెక్టర్ పర్యటనలో భాగంగా కడ ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి,జిల్లా వైద్యాఆ రోగ్య శాఖ అధి కారి పల్వన్‌కుమార్,జిల్లా విద్యాధికారి రేణుకాదేవి, తహశీల్దార్ విజయ్‌కుమార్, మున్సిపల్ కమీషనర్ బలరాం నాయక్, ఎంపీపీ ముద్దప్ప,మున్సిపల్ చైర్మేన్ జగదీశ్వర్‌రెడ్డి, వైస్‌చేర్మేన్ ఉషారాణి, ప్రధానోపాధ్యాయులు రాంరెడ్డిలతో పాటు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**బడిని గుడిలా భావించాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

### చిన్నారులు నులిపురుగుల బారిన పడకుండా చూడాలి : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, జూన్ 20, (ప్రభాతవార్త) :** ప్రమాదకరమైన నులిపురుగుల బారిన చిన్నారులు పడకుండా ప్రతిఒక్కరు బాధ్యత తీసుకొని వారికి పరిశుభ్రత పై తగిన సూచలనలు సలహాలు ఇవ్వాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం షాద్‌నగర్ డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ విజయలక్ష్మీ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో నులిపురుగుల నివారణ మందులను అందజేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై చిన్నారులకు అల్బాండజోల్ మందులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చిన్నారుల ఆరోగ్య బాధ్యత మనందరిపై ఉందని, వారికి నులిపురుగుల నివారణకై సూచనలు


విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను అందజేస్తున్న ఎమ్మెల్యే శంకర్, తదితరులు

అందజేయాలని అన్నారు. అదేవిధంగా 1-19 సంవత్సరాల లోపు పిల్లలు కచ్చితంగా ఈ నివారణ మందులను వేసుకునేలా చూడాలని అన్నారు. ప్రభుత్వం, వైద్య శాఖ ఆధ్వర్యంలో ప్రతి పాఠశాలల్లో నులిపురుల నివారణ మందులను సంవత్సరానికి రెండు సార్లు చొప్పున అందజేయడం జరుగుతుందని, విద్యార్థులందరు సద్వినియోగం చేసుకొని మందులను వేసుకోవాలని ఆయన చిన్నారులకు సూచించారు. అదేవిధంగా డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ విజయలక్ష్మీ మాట్లాడుతూ... నులిపురుగులు మానవుల్లోని ప్రేగుల నుంచి పోషకాలను గ్రహించి అభివృద్ధి చెందే పరాన్న జీవులని, ఇవీ మూడు రకలుగా ఉంటాయని విద్యార్థులకు వివరించారు. ఆరుబయట ఆడి శుభ్రంగా కడగకుండా ఏదైనా ఆహారం తీసుకున్నప్పుడు, అపరిశుభ్రత పరిసరాలలో నివసించడం వలన ఈ నులిపురుగుల సంక్రమణ వ్యాపిస్తుందని అన్నారు. ఇవీ కడుపులో ఉన్నట్లయితే వారిలో రక్తహీనత, పోషకాల లోపము, ఆకలి లేకపోవుట, బలహీనత, ఆందోళన, కడుపు నొప్పి, వికార ము, విరేచనాలు, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తాయని అన్నారు. పిల్లలందరు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండాలని ఆమె విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శంకర్‌రాథోడ్, హెచ్‌ఎం శివకుమారి, ఉపాధ్యాయులు, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్, ఆప్తాల్మిక్ ఆఫీసర్ శ్రీహరి, సీడీపీఓ నాగమణి, హెల్త్ సూపర్‌వైజర్ చంద్రకళ, శ్రీరామ, మున్సిపల్ కమీషనర్ వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు యాదయ్యయాదవ్, తిరుపతిరెడ్డి, బాబర్‌ఖాన్, రమేష్, చెట్ల పావని, గౌస్, రవి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన సమాజ ఏర్పాటుకు కృషి
### అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్


విద్యార్థినులకు ఆల్బెండజోల్ మాత్రలు వేస్తున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**వికారాబాద్,జూన్ 20, ప్రభాతవార్త:** ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పాటు కోసం ప్రతి విద్యార్థికి ఎలిపురుగుల నివారణ ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. గురువారం సంగం లక్ష్మీబాయి బాలికల ఉన్నత పాటశాలలో జాతీయ ఎలిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ర ప్రభుత్వం విద్యా, ఆరోగ్యం పై ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ప్రైవేట్ స్కూల్స్ కు దీటుగా ప్రభుత్వపాఠశాలలను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. విద్యార్థులు చదువులో నైపుణ్యత, క్రీడలలో ప్రతిభను చాటాలన్నారు. బాలికలు ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బాలికల రక్షణ కోసం పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం, స్కూల్ నందు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. వికారాబాద్ జిల్లాను అభివృద్ధి పథంలో ఉండేలా చేస్తామన్నారు. విద్యార్థులు అందరు విద్యలో ముందుండాలని, భోజన విషయంలో ఏవైనా సమస్యలు ఏర్పడితే అధికారుల దృష్టికి తేవాల న్నారు. ఎలిపురుగుల వల్ల ఎదురయ్యే ఆరోగ్యపరమైన సమస్యల పట్ల విద్యా ర్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. సంవత్సరం లో రెండుమార్లు ఈ మాత్రలు వేస్తారని, జిల్లాలో 1-19 వయస్సు గల చిన్నారులు, ప్రభు త్వ, ప్రైవేటు పాఠశాలలు, ఎస్సీ, ఎస్టీ ,బిసి, మైనారిటీ వసతిగృహాల్లో, గురుకులాలు, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లా డుతూ, విద్యార్థులు శ్రద్ధ, క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు అందరు బాగా చదువుకొని రాజకీయంగా, అధికారిగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా కొందరు విద్యార్థులు ఉపన్యాసం ఇవ్వగా..ఉపాధ్యాయులను, పిల్లలను అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుర్లపల్లి మం జుల, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి పల్వన్ కుమార్, పాఠశాల ప్రిన్సిపాల్ రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.


కల్యాణలక్ష్మి, షాదీముభారక్ చెక్కులు పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతున్న మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి పాల్గొన్న లబ్దిదారులు

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి
### మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

**మహేశ్వరం, జూన్ 20 ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. గురువారం మహేశ్వరం నియోజకవర్గంలోని మహేశ్వరం మండలంలో ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మి, షాదీముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సబితాఇంద్రారెడ్డి విచ్చేశారు. మహేశ్వరం మండలంలోని 123 మందికి తుక్కుగూడలో 25 మందికి పంపిణీ చేశారు. అదేవిధంగా మహేశ్వరం మండలంలోని ఇప్పటివరకు 2500 మందికి కల్యాణ లక్ష్మి,షాదీముభారక్ చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.లక్ష దానితో పాటు తులం బంగారం కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ లబ్దిదారులకు అందజేస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇప్పటివరకు అట్టి హామీ అమల్లోకి తేలేదుకాబట్టి త్వరితగతిన అట్టి హామీని పూర్తి చేయాల్సిన అవసరం ఎంతో ఉందని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు,మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# యోగా ధ్యానంపై విద్యార్థులకు అవగాహన
### టెన్త్ మెరిట్ విద్యార్థులకు పదివేల రూపాయల ఆర్థిక ప్రోత్సాహకాల పంపిణీ


విద్యార్థులకు అవగాహన కల్పించి.. ఉత్తమ ప్రతిభచాటిన విద్యార్థిని అభినందించి సన్మానించిన శ్రీవిజయ ప్రతాప్ మహారాజ్‌జీ

**శామీర్‌పేట, జూన్ 20, ప్రభాతవార్త** లాల్‌గడిమలక్‌పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు యోగా, ధ్యానంపై గురూజీ విజయ ప్రతాప్ మహారాజ్ అవగాహన కల్పించారు. గురువారం శామీర్‌పేట మండలంలోని లాల్‌గడిమలక్‌పేట్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన యోగా ధ్యానం అవశ్యకతపై అవగాహన కల్పించారు. పిల్లలతో ఆసనాలు వేయిస్తూ ఆనంద తాండవం పట్ల విద్యార్థులను ఉత్సాహపరిచారు. అదే విధంగ లాల్‌గడిమలక్‌పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి పరీక్షల్లో మంచి ప్రతిభను చాటి టాఫర్స్‌గా నిలిచిన విద్యార్థినిలను గ్రామ ప్రముఖులు, సంఘసేవకులు చందా నాగభూషణం వారికి పదివేల రూపాయలు ఆర్థికంగ ప్రోత్సాహాన్ని అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ అధ్యక్షతన విద్యార్థులకు పంపిణీ కార్యక్రమం జరిగింది. అందరి క్రియాశీలక భాగస్వామ్యంతో అత్యంత ఉత్సాహభరితంగ కార్యక్రమం కొనసాగింది. విద్యార్థులను ప్రోత్సహిస్తూ వ్యక్తిత్వ వికాస భాషణం చందానాగ భూషణం సేవా భావనను ఆ గురూజీతో పాటు ప్రధానోపా ద్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు సేవలను ప్రశంసించారు. ఆధ్యాత్మికత, సేవాగుణం అలవర్చుకుంటే బాగుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌ప్రభాకర్, గ్రామ పెద్దలు చందానాగ భూషణం, ప్రకాశ్, భానుప్రకాశ్, సురేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవాలి
### వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకట్ రాములు

**చేవెళ్ల, జూన్ 20 ప్రభాతవార్త :** ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకట్ రాములు, జిల్లా కార్యదర్శి కందుకూరి జగన్‌లు అన్నారు. గురువారం ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశంలో ఉపాధి హామీ పథకంలో కోట్లాది మంది పేదలు ఆదారపడి జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. ఇలాంటి పథకాన్ని కేంద్రంలో ఉన్న బిజెపి నరేంద్రమోడీ ప్రభుత్వం నీరు గారిచే పద్ధతిలో నిధులు భారీ ఎత్తున తగ్గిస్తూ క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్‌లకి గత 18 సంవత్సరాల నుంచి పనిచేస్తున్న వీళ్లకి కేవలం రూ.12వేల వేతనం ఇస్తూ వెట్టిచాకిరి చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం రూ.26వేలు నెలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 150 రోజుల పని దినాలు పెంచాలని,రోజువారి కూలి రూ.600 ఇవ్వాలని, ప్రతి వారానికి డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిధులు దారి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని కాంట్రాక్టర్లకి ఈ నిధులు మళ్లిస్తున్నారని ఉపాధి హామీ పొట్టగొడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు చెందిన నిధులని కాంట్రాక్టర్లకి కట్టబెడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ నాయకులు దేవేందర్, శంకర్‌పల్లి మండల నాయకులు మల్లేష్, అనంతయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# నీట్ ప్రవేశ పరీక్షలో అవతవకలపై విచారణ జరిపించాలి



**శామీర్‌పేట, జూన్ 20, ప్రభాతవార్త** నీటి ప్రవేశ పరీక్షలలో అవతవకలు జరిగినట్లు న్యాయ విచారణ జరపాలని సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శామీర్‌పేట మండల సిపిఎం నాయకులు మండల తహసీల్దార్ కార్యాలయం ముందు డిమాండ్ చేస్తూ న్యాయ విచారణ జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం శామీర్‌పేట మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం పార్టీ రాష్ట్రకమిటీ పిలుపు మేరకు శామీర్‌పేట మండల తహసీల్దార్ కార్యాలయం ముందు మండల సిపిఎం నాయకులు ఆందోళన వ్యక్తం చేసి తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. సిపిఎం నాయకులు పేర్కొంటూ నీట్ ప్రవేశ పరీక్షల్లో అవతవకలు జరిగాయని అన్ని మండలాల్లో నిరసిస్తూ న్యాయ విచారణ జరపాలని నిరసనలు ఆందోళన కార్యక్రమాలు చేపట్టినట్లు ప్రభుత్వం స్పందించాలని న్యాయ విచారణ జరిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం నాయకులు ఎం.కిష్టప్ప, వై.ఎల్లయ్య, ఎన్.మల్లిఖార్జున్, జి.మహేశ్ తదితరులు పాల్గొన్నారు.


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వెంకట్ రాములు

## పతకాలు సాధించిన అనిల్‌కుమార్‌కు అభినందనలు

**నేరెడ్‌మెట్ జూన్20 ప్రభాతవార్త:**

పాన్ ఇండియా నేషనల్ మాస్టర్ అథెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో మూడు బంగారు సాధించిన అంబోజు అనిల్ కుమార్‌ను గురువారం రాచకొండ పోలీస్ కమీషనర్ డాక్టర్ తరుణ్ జోషి నేరెడ్‌మెట్ వాయుపురిలోని కమీషనర్ కార్యాలయంలో అభినందించారు. గత ఏడాది ఫిబ్రవరి 22 నుండి 25వ తేదీల్లో థాయ్‌లాండ్‌లో జరిగిన 28వ ఏషియన్ మాస్టర్స్ అథెటిక్స్ చాంపియన్ షిప్-2024లో 45సంవల విభాగంలో 1బంగారు పతకం, 3 కాంస్య పథకాలు సాధించడం జరిగిందన్నారు. త్వరలో ఆస్ట్రేలియాలో జరగనున్న అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా అంబోజు అనిల్‌కుమార్‌కు పోలీసు శాఖ నుండి అన్నిరకాల సహాయ సహకారాలు అందిస్తామని, భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీఐ సీహెచ్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

### - ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులు వేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త**

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా అంబర్‌పేట్ నియోజకవర్గంలోని గవర్నమెంట్ పోలీస్ బాయ్స్ హై స్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంబర్‌పేట్ నియోజకవర్గం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ పద్మా వెంకటరెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒకటి నుంచి 19 సంవత్సరాల ఉన్న బాల బాలికలు నులిపురుగుల బారినపడే అవకాశం ఉంది కాబట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ వ్యాధి నివారణకు మందులు పంపిణీ చేయడం జరుగుతుందని, పిల్లలకు నులిపురుగుల వ్యాధి నివారణకు సబంధించిన ట్యాబ్లెట్ ఆల్బెండజోల్ ఇవ్వాలని తెలియజేశారు. ఈ ట్యాబ్లెట్ గవర్నమెంట్ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాల వద్ద లభిస్తాయని తెలిపారు. వీటితో పాటు ప్రతి ఒక్క మనిషి వ్యక్తిగత వికాసం గురించి ఆటలు ఆడడం, వ్యాయామాలు చేయడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, సమతుల్యమైన ఆహార నియమాలు పాటించడం అలవాటు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గవర్నమెంట్ హై స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ పటేల్, డాక్టర్ హర్షిత, డాక్టర్ హరి తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక విప్లవ సాహిత్య రూపశిల్పి శ్రీశ్రీ

### -ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వీడీ.రాజాగోపాల్

**చిక్కడపల్లి, జూన్ 20 ప్రభాతవార్త:**

తెలుగు సాహిత్యంలో వెలుగు కిరణంలా ప్రవేశించి, తెలుగు వారి నరాల్లో ప్రవహించిన మహాకవి శ్రీశ్రీ అని భూగర్భ గనుల శాఖ పూర్వ డైరెక్టర్, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వీడీ. రాజాగోపాల్ అన్నారు. రాగరాగిణి సాహితీ, సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో మహాకవి శ్రీశ్రీ వర్ధంతి సందర్భంగా ప్రముఖ గాయనీ గాయకులచే 'నేను సైతం' పేరుతో శ్రీశ్రీ సినీ గీత విభావరి కార్యక్రమం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో నిర్వాహక సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.వి.రమణకుమారి, ఎం.వి.సుబ్బలక్ష్మి ఆధ్వర్య ంలో జరిగింది. ముఖ్యఅతిథిగా డాక్టర్ వీడీ.రాజాగోపాల్ హాజరవగా ఆత్మీయ అతిథిగా త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి తదితరులు పాల్గొన్నారు. ప్రముఖ గాయనీ ఎం.వి.రమణకుమారి స్వరసారధ్యంలో జరిగే సినీ గీత విభావరిలో గాయనీ గాయకులు మంగళంపల్లి స్వర్ణ, పి.విజయకుమార్, ఖాసీమ్, ఐ.ప్రభాకరరావు, అంబాదాస్ తదితరులు అద్భుతంగా గానం చేశారు.

## తలసాని శంకర్ యాదవ్‌కు నివాళులర్పించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**అత్తాపూర్ జూన్20,ప్రభాతవార్త :**

మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సోదరులు,మోండా మార్కెట్ వ్యాపారుల సంఘం అధ్యక్షుడు తలసాని శంకర్ యాదవ్ దశదినకర్మకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హాజరై వారి చిత్రపటానికి నివాలులర్పించి.వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్,మాజీ మంత్రులు హరీష్ రావు, శ్రీనివాస్ గౌడ్,మల్లారెడ్డి,పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు,నాయకులు పాల్గొన్నారు.

### సాహితీ భాండాగారం ఆచార్య అనుమాండ్ల భూమయ్య

### -డిప్యూటీ కలెక్టర్ డా. ఏనుగు నరసింహారెడ్డి

**రవీంద్రభారతి, జూన్ 20 ప్రభాతవార్త :** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు ఆచార్య అనుమాండ్ల భూమయ్య విషయ పరిజ్ఞానం ఎనలేనిదని, ఆయన సాహితీ భాండాగారమని స్పెషల్‌గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ డా. ఏనుగు నరసింహారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ఆచార్య సాగి కలమాకరశర్మ సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. ఏనుగు నరసింహారెడ్డి విశిష్ట అతిథులు ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, నెల్లుట్ల రమాదేవి, మద్దాళి రఘురామ్, రచయిత్రి ధూళిపాళ అరుణ తదితరులతో కలిసి ఆచార్య అనుమాండ్ భూమయ్య సాహిత్యావలోకనం గ్రంథాన్ని ఆవిష్కరించి భూమయ్యను ఘనంగా తొలిప్రతిని అందించారు. రచయిత్రి అరుణ నాలో ఉన్న సాహిత్యానురక్తిని, సాహిత్య రచనాశక్తిని, జిజ్ఞాసను గుర్తించి, ప్రోత్సహించి, సాహిత్య రచనా విధానంలో పథనిర్దేశం చేసిన గురుతుల్యులు భూమయ్యకు ఈ సాహిత్యావలోకనం గ్రంథాన్ని అంకితం చేశారు. ఆచార్య అనుమాండ్ల భూమయ్య ఈ సాహిత్యావలోకనం గ్రంథం రచయిత్రి అరుణ శ్రద్ధ, జిజ్ఞాసల ప్రతిరూపమని, రచనా కళాకాంతుల మూటను స్వీకరించడం చాలా ఆనందంగా ఉందని స్పందనలో తెలిపారు.

### ఆవిష్కరణలను ప్రోత్సహించడమే లక్ష్యం

శామిర్‌పేట జూన్20,ప్రభాతవార్త : మారికొ ఇన్నోవేషన్ ఫౌండేషన్ దేశంలో ప్రభావవంతమైన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తున్న ఒక మార్గదర్శక సంస్థ,తన ద్వైవార్షిక ఇన్నోవేషన్ ఫర్ ఇండియా అవార్డ్స్ యొక్క 10వ ఎడిషన్ కోసం దరఖాస్తులను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది.ఈ ప్రతిష్టాత్మక ప్లాట్‌ఫారమ్,గణనీయమైన సానుకూల సామాజిక,పర్యావరణ మరియు ఆర్థిక ప్రభావాన్ని నడిపించే సామర్థ్యంతో సంచలనాత్మక ఆవిష్కరణలను గుర్తించి మద్దతు ఇస్తుంది.



విద్యార్ధులకు నులిపురుగుల మందులు వేస్తున్న కార్పోరేటర్ లింగాని ప్రసన్న



పిల్లలకు నులిపురుగుల మందు వేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, కార్పోరేటర్ రచనశ్రీ



విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులు వేస్తున్న కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్



నూలిపురుగుల మందులను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ పావనీ వినయకుమార్

# సకాలంలో నులిపురుగుల మాత్రలు వేసుకోవాలి

**అడ్డగుట్ట డివిజన్‌లో..**

**అడ్డగుట్ట,జూన్ 20 ప్రభాతవార్త:** చిన్నారులకు రక్తహీనత, జీర్ణ శక్తి పెరుగుదలకు సకాలంలో నులిపురుగుల మాత్రలు వేసుకోవాలని అడ్డగుట్ట డివిజన్ కార్పోరేటర్ లింగాని ప్రసన్న తెలిపారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం అడ్డగుట్ట ఆజాద్ చంద్రశేఖర్ నగర్‌లోని ప్రభుత్వపాఠశాలలో చదువుతున్న చిన్నారులకు కార్పోరేటర్ ప్రసన్న చేతుల మీదుగా చిన్న పిల్లలకు నులిపురుగుల మాత్రలు వేశారు. ఈ కార్యక్రమంలో అడ్డగుట్ట మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయిశంకర్, బిఆర్ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్, హెడ్ మాస్టర్, పద్మవతిలు పాల్గొన్నారు.

**ముషీరాబాద్‌లో..**

**ముషీరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** నులి పురుగులను నివారించటం ద్వారా పిల్లలను ఆరోగ్యంగా ఉంచుకుందామని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ పిలుపునిచ్చారు. గురువారం ముషీరాబాద్ నియోజకవర్గంలోని భోలక్‌పూర్ ప్రభుత్వ బాలికల పాఠశాలలో మరియు కవాడిగూడ ప్రభుత్వ ఆసుపత్రిలో 1 నుండి 19 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలకు ఆయన కవాడిగూడ కార్పోరేటర్ రచనశ్రీతో కలిసి నులిపురుగుల నివారణ టాబ్లెట్లు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్క తల్లి తండ్రులు తమ పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే ఈ మందులు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువనాయకులు ముఠా జైసింహ, కవాడిగూడ డివిజన్ అధ్యక్షులు వల్లాల శ్యాం యాదవ్, కార్యదర్శి సాయికృష్ణ, బీఆర్ఎస్ నాయకులు ముచ్చకుర్తి ప్రభాకర్, రాజశేఖర్‌గౌడ్, రఫీక్, బీజేపీ నాయకులు వెంకటేష్, ఏఎంహెచ్ఓ మైత్రేయి తదితరులు పాల్గొన్నారు.

**గోల్నాక డివిజన్‌లో...**

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త :** జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా గురువారం గోల్నాక డివిజన్‌లోని తులసిరామ్ నగర్ (లంక) ప్రభుత్వ పాఠశాలలో ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ పాల్గొని ఆరోగ్యవంతమైన పిల్లల కోసం ఆల్బెండజోల్ టాబ్లెట్లు వేయించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ 1-19 సంవత్సరాలలోపు ఉన్న పిల్లలందరికీ వేయించాలని డాక్టర్లు, అధికారుల అదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పకుండా ఈ మాత్రలు వేయించాలని సూచించారు.

**వెంగళరావునగర్ డివిజన్‌లో..**

**యూసుఫ్‌గూడ, జూన్ 20, ప్రభాతవార్త :** జాతీయ నులి పురుగు నివారణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఆల్బెండాజోల్ టాబ్లెట్లను అందజేశారు.వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని జవహర్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో డివిజన్ కార్పోరేటర్ దేదీప్య విజయ్ కుమార్ పాల్గొని విద్యార్థులకు అందజేశారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల్లో సాదారణంగా వర్షాకాలంలో నులి పురుగులు ఏర్పడుతాయని వీటి కారణంగా పిల్లల్లో మానసిక శారీరకంగా ఎదుగుదల లేకపోవడం అదేకాక రక్తహీనత ఏర్పడుతుందని ఈ టాబ్లెట్ వాడటం వలన ఈసమస్యలను నివారించవచ్చున్నారు.

**గాంధీనగర్ డివిజన్‌లో...**

**చిక్కడపల్లి, జూన్ 20 ప్రభాతవార్త:** పిల్లల్లో పోషక విలువలు పెంచడానికి కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వివిధ రకాల ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తోందని గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ అన్నారు. గురువారం గాంధీనగర్ డివిజన్ పరిధిలోని జవహర్‌నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం పిల్లలకు నూలి పురుగుల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయకుమార్, డివిజన్ బిజెపి అధ్యక్షుడు రత్నాసాయిచంద్, బిజెపి నేతలు శ్రీకాంత్, వివిస్టీ.రాజు, ఉమేశ్,సత్తిరెడ్డి, నర్సింహా, గణేష్, ప్రశాంత్, ఏఎన్ఎం అనిత, కృషా, సిస్టర్ ఆశావర్కర్లు దుర్గా,స్వప్నా పాల్గొన్నారు.

**బేగంబజార్ పరిధిలో..**

**బేగంబజార్,జూన్ 20ప్రభాతవార్త:** చిన్నారులను నులిపురుగు నుంచి రక్షించేందుకు నివారణ మందులను వేయించుకోవాలని జాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్ కోరారు. గురువారం గాంధీభవన్ సమీపంలో ఉన్న ప్రభుత్వ నాంపల్లి హైస్కూల్‌లోఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినీలకు కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్ మందులను వేశారు.ఈకార్యక్రమంలో డాక్టర్ ఉమేర్రా,శ్రీనివాస్‌యాదవ్, అమర్‌సింగ్,రామకృష్ణ,రేణు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సమగ్ర కులగణన...బిసి రిజ్వేషన్లపై స్పష్టమైన వైఖరి ప్రకటించాలి

### -లేకుంటే జూలై 15న సెక్రటేరియట్ ముట్టడి : రాజారాం యాదవ్



భారతరాజ్యాంగం, రాహుల్‌గాంధీ హామీలను చూపుతున్న రాజారాంయాదవ్, కరుణాకర్ ,శారదాగౌడ్, దత్తాత్రేయ తదితరులు

**హైదరాబాద్,జూన్ 20,ప్రభాతవార్త:**

సమగ్ర కులగణన, స్థానిక సంస్థల్లో బిసిలకు రిజర్వేషన్లపై స్పష్టమైన వైఖరి ప్రకటించకపోతే జూలై 15న సెక్రటేరియట్ ముట్టడిస్తామని బిసి జనసభ రాష్ట్ర అధ్యక్షులు రాజారాం యాదవ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో వివిధ కుల సంఘాలు, బిసి సంఘాలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రాజారాం యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ..కామారెడ్డి డిక్లరేషన్‌లో ప్రకటించిన విగ్ధానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అయితే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మాత్రం ..సమగ్ర కులగణన ,బిసిలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండానే మరోసారి బిసిల గొంతు కోయాలని చూస్తుందని ఆరోపించారు. అయితే సిఎం రేవంత్‌రెడ్డి దొడ్డిదారిన స్థానిక సంస్థల ఎన్నికలకు ఎన్నికలు నిర్వహించాలని కుట్రలు చేస్తున్నారని అందుకు ప్రైవేట్ వ్యక్తులతో హైకోర్టులో పిటిషన్ వేయించే కుట్రలు చేస్తున్నారని విమర్శించారు.కావున యావత్ సమాజం ప్రభుత్వం చర్యలను అడ్డుకోవాలని రాజారాంయాదవ్ పిలుపునిచ్చారు. భావితరాల మనబిడ్డల భవిష్యత్ కోసం బిసి కులాలు, కులసంఘాలు ఒకతాటిపైకి వచ్చి జూలై 15న తలపెట్టిన ఛలో సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో బిసి హిందూ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్, ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కరుణాకర్ ముదిరాజ్, ఓయూ జేఏసీ చైర్మన్ ఎల్చల దత్తాత్రేయ , న్యాయవాది శారదాగౌడ్, టి.జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు మేకల కృష్ణ, రాజు ముదిరాజ్, అడ్వకేట్ జేఏసీ లొడంగి గోవర్ధన్, మహేష్‌గౌడ్, నరహరి, అశోక్‌పోశం తదితరులు పాల్గొన్నారు.

## దోమల్‌గూడలో అడిషనల్ కమిషనర్ స్నేహ శబరీష్ ఆకస్మిక తనిఖీ

### -కార్మికుల ఫేస్ రికగ్నిషన్ అటెండ్స్‌పరిశీలన



దోమల్‌గూడలో కార్మికుల ఫేస్ రికగ్నిషన్ హాజరు నమోదును పరిశీలిస్తున్న స్నేహ శబరీష్

**హైదరాబాద్, జూన్ 20,ప్రభాతవార్త:**

జిహెచ్ఎంసి పరిధిలోని పారిశుద్ధ్య కార్మికుల హాజరు నమోదు ప్రకారంగా వేతనాలు చెల్లింపునకు అమలు చేస్తున్న ఫేస్ రికగ్నిషన్ అటెండెన్స్ ప్రక్రియను అడిషనల్ కమిషనర్ స్నేహ శభరీష్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈమేరకు గురువారం దోమల్‌గూడ ఏరియా ఏవీ కాలేజీ వద్ద కవాడిగూడ ఎస్ఎఫ్ఏ పరిధజలో గల శానిటేషన్ బృందాల హాజరు నమోదును ఆకస్మికతంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా అడిషనల్ కమిషనర్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఏ కింద నాలుగు బృందాలు పనిచేస్తున్నాయని ,ఒక్కో బృందంలో ఏడుమంది కార్మికులు ఉంటారని తెలిపారు. అందులో 20మంది కార్మికులు హాజరుకాగా, ముగ్గురు గైర్హాజరయ్యారని, నలుగురు వీక్లీ ఆఫ్‌లో వెళ్ళారని, ఒకరు మెటర్నిటీ లీవ్‌లో ఉన్నారన్నారు. ఈఫేషియల్ రికగ్నిషన్ యాప్ ద్వారా లైవ్ ఇమేజ్‌తో రెండు నుంచి మూడు సెకండ్లలో ఫోటో క్యాప్చర్ హాజరు నమోదవుతుందని, కళ్లు బ్లింక్ చేయకుండా ఫోటో క్యాప్చర్ కాదని స్పష్టం చేశారు. లైవ్‌గా కాకుండా ఫోటోతో టైం అవుట్ అవుతుందని తెలిపారు. ఏప్రిల్ నుంచి జిహెచ్ఎంసి పరిధిలో ఈఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్ సిస్టం అమలు చేస్తున్నామని ,ఇది అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై పనిచేస్తుందన్నారు. ఈయాప్‌ద్వారా జిహెచ్ఎంసిలో పనిచేస్తున్న 19700మంది శానిటేషన్ వర్కర్ల అటెండెన్స్ రోజూ ఉదయం ఉదయం5నుంచి 6గంటల లోపు నమోదు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటి ప్రతినిధులు



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటి ప్రతినిధులు

**చార్మినార్,జూన్ 20 ప్రభాతవార్త :**

రానున్న ఆషాడ మాసం బోనాల జాతర ఉత్సవాలను పురస్కరించుకుని భాగ్యనగర్ శ్రీ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటి చైర్మన్ గాజుల అంజయ్య ఆధ్వర్యంలో పాతబస్తీలోని పలు దేవాలయాలకు చెందిన కమిటీల ప్రతినిధులు గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వరంగా కలిసి వేద పండితుల మంత్రోచ్ఛరణాలతో ఘనంగా సత్కరించారు.ఆషాడ మాసం బోనాల జాతర ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని గాజుల అంజయ్య కోరారు. పాతబస్తీలో జరగనున్న ఆషాడ మాసం బోనాల జాతర ఉత్సవాలలో పాల్గొనాలని ముఖ్యమంత్రిని దేవాలయాల కమిటీల ప్రతినిధులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా ఇంఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్,రాజ్యసభ సభ్యులు మందడి అనిల్ కుమార్ యాదవ్,ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్,ఉమ్మడిదేవాలయాల ఊరేగింపు కమిటి చైర్మన్ గాజుల అంజయ్య,ప్రతినిధులు పొటేల్ సదానంద్ యాదవ్,మధుసూధన్ గౌడ్,అలెభాస్కర్,మధుసూధన్ యాదవ్,దినేష్,హంసరాజ్, కైలాస్,వెంకటేష్,రాహుల్,అరవింద్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## టిఎన్‌జిఓ అధ్యక్ష కార్యదర్శులకు ఘనసన్మానం

**తార్నాక, జూన్ 20 ప్రభాతవార్త :**

టీఎన్‌జీవోస్ నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన మారేం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శిముజీబ్ హుస్సేన్‌లను నగరంలోని టీఎన్‌జీవోస్ సెంట్రల్ యూనియన్ కార్యాలయంలో గురువారం ఓ.యూ ఎన్జీవోస్ అధ్యక్షులు జ్ఞానేశ్వర్, ఓ.యూ ఎంప్లాయిస్ యూనియన్ నాయకుల బృందం ఘనంగా సన్మానించారు. అనంతరం ఓ.యూలో నాన్‌టీచింగ్ సిబ్బంది సమస్యల గురించి వారితో చర్చించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శంకరయ్య, భీమయ్య, అశోక్, భూమారావు, శంకర్ నాయక్, రాకేష్, ఓ.యూ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు అక్బర్ బేగ్, రాజేష్, మల్లేష్, మెహతాబ్ తదితరులు పాల్గొన్నారు.

## మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి : కార్పొరేటర్

**మైలార్‌దేవ్‌పల్లి,జూన్ 20 ప్రభాతవార్త :**

మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని వాంబే కాలనీ, బృందావన్ కాలనీ,బాలాజినగర్ కాల నీతో పాటు పలు బస్తీలో గురువారం స్థానిక కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పలు ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు.స్థానిక బస్తీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అడిగి తెలుసుకున్నారు.బస్తీలలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైలార్‌దేవ్ పల్లి డివిజన్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు.అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఎఈ నరసింహమూర్తి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాహుల్,వాటర్ వర్క్స్ మేనేజర్ జియా,మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బిజెపి అధ్యక్షులు అడికె జనార్ధన్,బిజెపి నాయకులు రఘునాథ్, హనుమంతరెడ్డి, శేషి రెడ్డి,మధు, ఎన్నూ రవి,శంకర్‌రెడ్డి,తలారి చిన్న అడికే శివ శంకర్, నరసింహ,ప్రతూష్‌తో పాటు బస్తీ వాసులు,పలువురు అధికారులు పాల్గొన్నారు.

## యస్‌బిఐ రివార్డ్ పాయింట్ల పేరుతో మోసం

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** యస్‌బీఐ బ్యాంకు యోనో యాప్ ఇచ్చే రివార్డ్ పాయంట్ల పేరుతో మోసానికి పాల్పడ్డారు సైబర్ నేరగాళ్ళు. రెండు లక్షల నగదు కాజేసి పత్తా లేకుండా పోయారు. సైబర్ క్రైమ్ పోలీసుల వివరాల ప్రకారం, నగరానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగిని(60)కి యస్‌బీఐ బ్యాంకు పేరుతో రివార్డ్ పాయంట్లకు సంబంధించిన సందేశం వచ్చింది. అందులో ఉన్న లింకు క్లిక్ చేస్తే యోనో యాప్‌లో రివార్డ్ పాయంట్లు జమవుతాయని ఆ సందేశంలో ఉంది. దాంతో బాధితురాలు ఆ లింకును తెరిచి వివరాలు నింపసాగింది. రివార్డ్ పాయంట్లు కావడంతో ఆమె బ్యాంక్ వివరాలు కూడా ఎంటర్ చేసింది. కానీ యోనో యాప్‌లో రివార్డు పాయంట్లు రాకపోగా, తన ఖాతా నుంచి మొత్తం రూ.2,43,800 గుర్తు తెలియని వ్యక్తి యస్‌బీఐ ఖాతాకు బదిలీ చేయబడినట్లు గుర్తించింది. అంతే కాకుండా ఆమె ఫోన్‌లో ఓటీపీని ఆటోఫిల్ ఆప్షన్ ఎనేబుల్ చేసుండడంతో, తన ప్రమేయం లేకుండానే డబ్బు దోచేశారు. దాంతో నగర సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించిన బాధితురాలు ఫిర్యాదు చేయగా, ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు ఆమె బ్యాంక్ ఖాతాలు ఫ్రీజ్ చేశారు. బాధితురాలి డబ్బు తిరిగి రికవరీ చేసే కోణంలో దర్యాప్తు చేపట్టారు. అధికారిక ఎస్ఎంఎస్‌ల రూపంలో నకిలీ మెసేజిలను వాడి సైబర్ నేరస్థులు వరుస మోసాలు, దోపిడీలు చేస్తున్న తరుణంలో ఖాతాదారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సైబర్ పోలీసులు సూచిస్తున్నారు. బ్యాంకు నుంచి వచ్చిన ఎటువంటి మెసేజినైనా, అనుమానాస్పదంగా అనిపిస్తే దానిని ఓపెన్ చేయకుండా తొలగించాలని పేర్కొన్నారు. వీలైనంత వరకూ స్థానిక బ్యాంకు బ్రాంచికి వెళ్ళి మాత్రమే తమ లావాదేవీలు చేసుకోవాలని చెప్పారు. ఏదైనా సైబర్ నేరం జరిగితే ఆలస్యం చేయకుండా మరుక్షణమే 1 9 3 0 కి ఫోన్ చేసి సమాచారం అందించడమే కాకుండా స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే, పోయిన డబ్బు రికవర్ అయ్యే అవకాశాలు ఎక్కువ అని తెలిపారు.

## రౌడీషీటర్లు పెచ్చుమీరితే చట్టపరంగా చర్యలు తప్పవు

### -హెచ్చరించిన చిక్కడపల్లి సిఐ ఏరుకొండ సీతయ్య

**చిక్కడపల్లి, జూన్ 20 ప్రభాతవార్త:** రౌడీషీటర్లు పెచ్చుమీరితే చట్టపరంగా చర్యలు తప్పవని చిక్కడపల్లి పోలీసు స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఏరుకొండ సీతయ్య హెచ్చరించారు. ఎక్కడి నుంచైనా రౌడీషీటర్లపై ఫిర్యాదులు అందితే కఠిన చర్యలు తప్పవని, సత్ప్రవర్తనతో మెలగాలని, లేకపోతే చర్యలు తప్పవన్నారు. గురువారం పోలీసుస్టేషన్ పరిధిలో వివిస్టీ, నాగమయ్యకుంట ప్రాంతానికి చెందిన కూరగాయల వ్యాపారం నిర్వహించే డి.అశోక్ కుమారుడు డి.అశోక్(20)తో పాటు మిగతా రౌడీ షీటర్లకు ఫ్యామిలీ కౌన్సిలింగ్ ఇచ్చారు. ఇన్‌స్పెక్టర్ ఏరుకొండ సీతయ్య మాట్లాడుతూ రౌడీషీటర్లు రాబోయే పండుగల సందర్భంగా ఇబ్బందులకు గురిచేస్తే చట్టపరంగా ముందుకు సాగుతామన్నారు. రౌడీషీటర్‌గా కేసు నమోదై ఉన్నవారు ఎక్కడికి వెళ్లినా, ఇళ్ళు మారినా పోలీసుస్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని, ఎక్కడైనా ఏ గొడవలో కూడా తలదూర్చకూడదంటూ హుకుం జారీ చేశారు. రౌడీషీటర్లుగా ఉంటే సమాజంలో చిన్నచూపు చూస్తారని, గొడవలకు దూరంగా ఉంటూ సమాజంలో మంచిగా మెలగాలన్నారు. గొడవలు, రౌడీయిజం వలన కుటుంబానికి నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. పిల్లలు, కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడకుండా సమాజంలో గౌరవంగా జీవించాలని సూచించారు. ఇప్పటికే లా అండ్ ఆర్డర్ సక్రమంగా ఉండేందుకు రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇస్తున్నామని, ఎవరైనా హద్దుమీరితే కఠినంగా వ్యవహరించక తప్పదని హెచ్చరించారు.

## మీర్‌పేట్‌లో చెయిన్ స్నాచర్ అరెస్టు..

### -చోరీ సొత్తు స్వాధీనం

**సరూర్‌నగర్, జూన్ 20 ప్రభాతవార్త:**

రోడ్డుపై ఒంటరిగా నడుచుకుంటూ వెళ్తున్న ఓ మహిళను టార్గెట్ చేసి చెయిన్ స్నాచింగ్ చేసిన ఒక నిందితుడిని మీర్‌పేట్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. ఈ మేరకు నిందితుడి వద్ద నుండి 14 గ్రాములు బంగారు మంగళ సూత్రం గొలుసును, చోరీకి ఉపయోగించిన మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ కాశీవిశ్వనాథ్ కథనం ప్రకారం నెల్లూరు జిల్లా కొండాపూర్ మండలం గోటి గుండాల గ్రామం రామాలయం వీధికి చెందిన సర్వేపల్లి వినయ్ (24) బతుకుదెరువు నిమిత్తం నాలుగు సంవత్సరాల క్రితం హైదరాబాద్ బిఎన్‌రెడ్డినగర్‌కు కుటుంబ సమేతంగా వచ్చి అద్దె ఇంట్లో నివసిస్తున్నాడు. కార్పెంటర్ పని చేసే అతను చెడు అలవాట్లకు బానిసై జల్సాల కోసం చోరీ చేయాలని నిర్ణయించుకొని ఈ నెల 10న సాయంత్రం 7 గంటలకు హస్తినాపురం టీచర్స్ కాలనీలో రోడ్డుపై ఒంటరిగా నడుచుకుంటూ వెళ్తున్న విశ్వేశ్వరయ్య కాలనీ నివాసి అగుకుంబం పద్మ మెడలో నుండి బంగారు పుస్తెలతాడును తెంచుకొని మోటార్ సైకిల్‌పై పరారయ్యాడు. ఈ మేరకు బాధితురాలు ఫిర్యాదు చేయడంతో రంగంలో దిగిన క్రైం సిబ్బంది విచారణ జరిపి నిందితుడిని అరెస్టు చేసి చోరీ సొత్తును రికవరీ చేశారు. ఈ మేరకు వినయ్‌ను రిమాండ్‌కు పంపి కేసును దర్యాప్తు చేస్తున్నారు.

## అవినీతి అక్రమాలపై నిష్పక్షపాత విచారణ జరపాలి

### -టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు సాయిబాబా



సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నేత సాయిబాబా

**ముషీరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** జీహెచ్ఎంసీలో జరిగిన అవినీతి, అక్రమాలపై మంత్రులతో పాటు అధికారులపై కూడా నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా డిమాండ్ చేశారు. గురువారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీహెచ్ఎంసీలో ఎంతో మంది అధికారులు అవకతవకలకు పాల్పడి, ఇష్టారీతిగా వ్యవహరించి, వేలకోట్లు అప్పులు చేసి, నేడు జీతాలు ఇవ్వలేని స్థితికి జీహెచ్ఎంసీని తీసుకువచ్చారని ఆరోపించారు. తెలుగుదేశం పాలనతో క్లీన్ అండ్ గ్రీన్ సిటీ వంటి ఎన్నో అవార్డులు సాధించిన జీహెచ్ఎంసీని గత బీఆర్ఎస్ ప్రభుత్వం నాశనం చేసిందని ధ్వజమెత్తారు. జీహెచ్ఎంసీలో కోట్లాది రూపాయల అవినీతి అధికారులు ఎంతో మంది ఉన్నప్పటికీ వారిపై చర్యలు లేవని, అడిషనల్ కమీషనర్ పదవీ విరమణ తరువాత కూడా గత మూడు సంవత్సరాలుగా డిప్యూటేషన్‌పై అదే పదవిని అంటిపెట్టుకుని పైరవీలు సాగిస్తున్నారని ఆరోపించారు. వర్షాకాలం సమీపించినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవటం విచారకరమని అన్నారు. ప్రజల నుండి ట్యాక్స్‌లు మాత్రం ముక్కుపిండి వసూలు చేస్తున్నారు కానీ ప్రజల సంక్షేమాన్ని మాత్రం పట్టించుకోవటం లేదని మండిపడ్డారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, ఎస్.ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో మానసిక, శారీరక ఉల్లాసం : ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



అంబర్‌పేటలో యోగా దినోత్సవ వేడుకల్లో విద్యార్థులతో కలిసి యోగా చేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త**

అంబర్‌పేట్ నియోజకవర్గంలోని అంబర్‌పేట్ ప్లే గ్రౌండ్‌లో గురువారం జరిగిన ఇన్స్టిట్యూట్ ఫర్ కల్చరల్ ట్రైనింగ్ ఫౌండేషన్, అంబర్‌పేట్ రికగ్నైజ్‌డ్ ఆర్గనైజేషన్ స్కూల్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ పద్మా వెంకటరెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ మాట్లాడుతూ యోగా భారతదేశపు ప్రాచీన కళ అని, ఎన్నో వందల, వేల సంవత్సరాలుగా వస్తున్న కళ అని, మన జీవన వైవిధ్యాన్ని మార్చేసిందని తెలిపారు. శారీరకంగా, మానసికంగా ఉత్తేజాన్ని కలిగిస్తుందని తెలిపారు. యోగాను చిన్న పిల్లల నుండి మయసు మళ్లిన పెద్దవాళ్ల వరకు ప్రతి ఒక్కరూ తమ దినచర్యల్లో భాగంగా అభ్యసించవచ్చని, తన అనుభవపూర్వకంగా పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్యనిర్వహకులను, ఇందులో పాల్గొన్న వాళ్లను శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలకు చెందిన ప్రిన్సిపల్ శ్రవణ్, రామ్మూర్తి, మధుసూదన్, రాజశేఖర్, డాక్టర్ సత్యరెడ్డి, ఐఎంసిటిఎఫ్ ప్రెసిడెంట్ కాంతారెడ్డి,మధుసుధన్, నిరంజన్ పాల్గొన్నారు.

## విద్యారంగంపై సమగ్ర సమీక్ష నిర్వహించాలి

### -సిఎం రేవంత్‌రెడ్డికి ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుడు విజ్ఞప్తి

**హైదరాబాద్,జూన్ 20,ప్రభాతవార్త:**

చాలాకాలంగా తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగం నిర్లక్ష్యా నికి గురైందని అతి కీలకమైన ఈరంగంపై సమగ్రమైన సమీక్ష నిర్వహించి విద్యారంగాన్ని గాడిలో పెట్టాలని ఓప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇంద్రనగర్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొమ్ము ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ స్వరాష్ట్రంలో విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తారని భావించినా ఆస్థాయిలో ప్రాధాన్యత లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు లేక, ఉపాధ్యాయుల కొరత, వసతి గృహాల్లో నాణ్యతలేని ఆహారం వంటివి విద్యారంగాన్ని పట్టిపీడిస్తున్నాయన్నారు. పదోన్నతులు బదిలీల విషయంలో ఉపాధ్యాయులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారన్నారు. ఈనేపథ్యంలో రేవంత్ సర్కార్ ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రిని కలిసేందుకు పలుమార్లు యత్నించినా ప్రయోజనం లేకుండా పోయిందని విచారణ వ్యక్తం చేశారు. ప్రజాపాలన అందిస్తామని ప్రభుత్వం ఏర్పాటు చేసి ప్రజలను కలవకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ ఇస్తే విద్యారంగం ఎలా ఉండాలో తన వంతుగా వివరిస్తానని చెప్పారు.

### రాజధానికి ధీటుగా మణికొండను అభివృద్ధి చేస్తాం : నరేందర్

**నార్సింగి, జూన 20 ప్రభాతవార్త :** రాజధాని హైదరాబాద్ మహా నగరానికి ధీటుగా మణికొండ మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తున్నామని చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్ పేర్కొన్నారు. గురువారం మణికొండ మున్సిపల్ కార్యాలయంలో సాధారణ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సభ్యులంతా వివిధ అభివృద్ధి పనుల కోసం ఏకగ్రవ తీర్మాణం చేశారు. సిసి రోడ్ల మరమ్మత్తుల కోసం 88.లక్షలు, బిటి రోడ్స్ కోసం రూ.50.లక్షలు, మ్యాన్‌హోల్స్ మరమ్మత్తుల కోసం 106.లక్షలు, ఎలక్ట్రికల్ వర్క్స్ కోసం రూ.45.లక్షలు, కమ్యూనిటీ హాల్స్ మిగులు పనుల కోసం 164.లక్షలు, ఎస్‌డబ్ల్యుడి కొత్త లైన్ల కోసం 245.లక్షలు, ఇతర పనుల కోసం 151.9లక్షల బడ్జెట్‌ను కేటాయించేందుకు కౌన్సిల్ సభ్యులంతా కలిసి తీర్మాణించారు. ఈ సందర్భంగా చైర్మన్ నరేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ అధికారులు, సభ్యులందరి సహకారంతో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, కమీషనర్ ప్రదీప్ కుమార్, టిపిఓ సంతోష్‌సింగ్, మేనేజర్ రమేష్, ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

### దూద్‌బౌలిలో అత్యంత వైభవంగా 22 నుంచి 26 వరకు బ్రహ్మోత్సవాలు

**చార్మినార్,జూన్ 20 ప్రభాతవార్త :** దూద్‌బౌలి ఉందాబజార్‌లోని శ్రీ సిద్ధి బుద్ధి సమేత గణపతి స్వామి మరియు శ్రీ సీతారామ వీరాంజనేయ స్వామి వార్ల దేవస్థానముల 17వ వార్షిక బ్రహ్మోత్సవాలను జూన్ నెల 22 నుంచి 26 వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నామని దేవాలయాల వంశ పారంపర్య ధర్మకర్త మహేశ్వరం శ్రీనివాసాచారి తెలిపారు.22వ తేదీన గణపతి హోమం,శ్రీ సరస్వతి అమ్మవారికి నవకలశాలతో అభిషేకం,23వ తేదీన ధ్వజ కుంభ ఆరాధన,శ్రీ సీతారాముల కళ్యాణం, నిత్య పూర్ణహుతి,24వ తేదీన శ్రీ శివ పార్వతుల కళ్యాణం,25వ తేదీన శ్రీ సిద్ధి బుద్ధి సమేత గణపతి స్వామివారి కళ్యాణం,26వ తేదీన శ్రీ గణపతి స్వామి,శ్రీ సీతారామంజనేయ స్వామి వార్లకు 108 కలశములతో అభిషేకం తదితర కార్యక్రమాలు జరగనున్నాయని ఆయన తెలియేజేశారు.బ్రహ్మోత్సవాలలో పలువురు ప్రముఖులు బ్రహ్మోత్సవాలలో పాల్గొంటున్నారని,భక్తులు బ్రహ్మోత్సవాలలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి.దైవాగ్రహమునకు పాత్రులు కాగలరని శ్రీనివాసాచారి కోరారు.



చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### చిన్నారుల చదువుతో అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే శంకర్

**షాద్‌నగర్, జూన్ 20, (ప్రభాతవార్త) :** నేటి చిన్నారులు ఉన్నతంగా చదివితే భవిష్యత్తులో దేశం ఎంతో అభివృద్ధి చెందుతుందని, ప్రతి చిన్నారిని బడిలో చేర్పించి ఉన్నత శిక్షఖరాలకు చేర్చాల్సిన బాధ్యత మనందరి పై ఉందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఫరూఖ్‌నగర్ మండలం గంట్లవెల్లి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే శంకర్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందజేస్తుందని, ప్రతి పేద విద్యార్థి ఉన్నతంగా చదువుకోవడానికి అన్ని సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. చిన్నారులను బడికి పంపించడం ద్వారా వారిలో ఉన్న సృజనాత్మకత వెలికి తీయడం జరుగుతుందని, తద్వారా వారు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకునే అవకాశం ఉంటుందని అన్నారు. గ్రామాల్లో చిన్నారుల తల్లిదండ్రులు క్రమం తప్పకుండా విద్యార్థులను పాఠశాలలకు పంపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, పీసీసీ సభ్యులు బాబర్‌ఖాన్, యాదయ్యయాదవ్, ఎంఈఓ శంకర్‌రాథోడ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ మాజీ సర్పంచి, మాజీ వార్డు సభ్యులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## టియూడబ్ల్యూజే(ఐజెయూ) రాష్ట్ర కార్యదర్శిగా కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, జూన్ 20 ప్రభాతవార్త :** టీయూడబ్ల్యూజే(ఐజెయూ) రాష్ట్ర కార్యదర్శిగా కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఖమ్మంలో జరిగిన రాష్ట్ర మహాసభల్లో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో రంగారెడ్డి జిల్లా అధ్యక్షునిగా కొనసాగుతున్న శ్రీకాంత్ రెడ్డికి రాష్ట్ర కార్యవర్గంలో కీలక పదవీ లభించింది 22 ఏళ్లుగా జర్నలిస్టుగా రంగారెడ్డి జిల్లాలో నూతన తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించిన శ్రీకాంత్ రెడ్డి గత కొన్ని సంవత్సరాలుగా జిల్లా అధ్యక్షునిగా కొనసాగుతున్నారు. జర్నలిస్టుగా సమస్యలు పరిష్కారంలో ముందుండి శ్రీకాంత్ రెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి, ప్రస్తుత రంగారెడ్డి జిల్లా అధ్యక్షునిగా అందరి మన్ననలు పొందారు. జిల్లాలోని జర్నలిస్టులకు ఏ ఆపద వచ్చిన ముందుంటారని, ప్రస్తుతం రాష్ట్రస్థాయిలో సేవలు అందించి మంచి పేరు తెచ్చుకుని జిల్లా పేరును అగ్రస్థానంలో నిలపాలని జిల్లా జర్నలిస్టులు ఆకాంక్షిస్తున్నారు. రాష్ట్ర కార్యదర్శిగా శ్రీకాంత్ రెడ్డి, ఎన్నికవ్వటం పట్ల జిల్లాలోని ఆయా నియోజకవర్గాల, మండలాల యూనియన్ నేతలు లిస్టులు, ప్రెస్ క్లబ్‌ల నేతలు హర్షం ప్రకటించారు.

**జర్నలిస్టుల గొంతుకగా పనిచేస్తా**

జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తూ వారి గొంతుకగా ఉంటానని నూతన రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికవ్వడానికి సహకరించిన యూనియన్ సీనియర్ నేతలకు, 33జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులకు, నేషనల్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులకు, జర్నలిస్ట్ సోదరులకు ధన్యవాదాలు తెలిపారు. నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని హామీ ఇచ్చారు. అర్హులైన వారందరికి అక్రిడేషన్ కార్డులు అందేలా కృషిచేస్తామన్నారు. రైల్వే రాయితీని పునరుద్దరించేలా కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాము అన్నారు. మహాసభల్లో పాల్గొన్న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిలు, ఇళ్ల స్థలాలు పట్టాలపై ఒక స్పష్టమైన హామీ ఇచ్చారని ఇది ఎంతో గొప్ప శుభవార్త అని పేర్కొన్నారు. మహాసభల్లో చేసిన తీర్మాణాలను ముందకు తీసుకెళ్లి అందరికీ అండగా ఉంటామన్నారు.

### కేంద్రమంత్రులకు బిజెపి శ్రేణుల స్వాగతం

**ఘట్‌కేసర్, జూన్ 20, ప్రభాతవార్త:** కేంద్రమంత్రులుగా ప్రమాణం స్వీకారం చేసి హైదరాబాద్‌కు చేరుకున్న కిషన్‌రెడ్డి, సంజయ్‌కుమార్‌లకు బిజెపి శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. హైదరాబాద్ బేగంపేట్ విమానాశ్రయంలో మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు పట్లోళ్ల విక్రమ్‌రెడ్డి, ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డిలతో పాటు ఘట్‌కేసర్, పోచారం మున్సిపాలిటీలు, రూరల్ మండల నాయకులు మంత్రులకు స్వాగతం పలికారు. కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రిగా గంగాపురం కిషన్‌రెడ్డి, కేంద్ర హోంశాఖ సహాయమంత్రిగా బండి సంజయ్‌కుమార్‌లు ఢిల్లీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా హైదరాబాద్‌కు రావడంతో విమానాశ్రయంలో నాయకులు స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో ఘట్‌కేసర్, పోచారం మున్సిపాలిటీల అధ్యక్షులు విప్పర్ల హనుమాన్, సురేశ్నాయక్, జవహర్‌నగర్ ఎంసీ అధ్యక్షులు కమల్, నాయకులు బసవ రాజుగౌడ్, గొంగళ్ల బాలేష్, శివరాయక్, నరేశ్, వీరారెడ్డి, వంశీ, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులు నైపుణ్యతతో ముందుకు సాగాలి

**ఘట్‌కేసర్, జూన్ 20, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో గురువారం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగం ఐఈఈఈ ద్వారా 48 గంటల హ్యాకథాన్ 'స్మార్ట్ హాక్స్ బీటా 2కె24 నిర్వహిస్తున్నారు. ఈనెల 20న ప్రారంభమైన కార్యక్రమం మూడు రోజుల పాటు కొనసాగుతుందని తెలిపారు. ముఖ్యఅతిథులుగా డేటా టిసీఎస్ హెచ్ఐడి ప్రోగ్రామ్ డైరక్టర్ అనలిటిక్స్ డాక్టర్ పవన్‌కుమార్ ధమరాజు, ఎల్‌టి మైండ్ ట్రీ డేటా సైంటిస్ట్ ప్రసాద్ ఒరుగంటిలు విచ్చేసి హ్యాకథాన్‌ను ప్రారంభించారు. హ్యాకథాన్‌ల వంటి కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా నైపుణ్యతను మెరుగు పరచుకోవచ్చని వారు సూచించారు. డేటాను అర్థం చేసుకోవడంలో సమస్య ప్రకటన, నైపుణ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఏయూ ఉపకులపతి అర్చన మంత్రి, రిజిస్ట్రార్ బాలాజీ ఉట్ల, డీన్లు, విభాగాధిపతులు విజయ్ కుమార్, విష్ణుమూర్తి, మహిపతి శ్రీనివాస్‌రావు, మల్లికార్జున్‌రెడ్డి, కన్వీనర్లు ఎం.తృప్తి, అసోసియేట్ ప్రొఫెసర్ పర్దీప్‌కుమార్, అర్జున్, దుర్గేశ్‌నందన్ తదితరులు పాల్గొన్నారు.

### నీట్ పేపర్ లీకేజ్ కుంభకోణంపై విచారణ జరపాలి

**ఘట్‌కేసర్, జూన్ 20, ప్రభాతవార్త:** నీట్ పేపర్ లీకేజ్ కుంభకోణంపై విచారణ జరిపి నిందితులను శిక్షించాలని సీపీఎం మండల కార్యదర్శిఎన్.సబిత డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్‌లో గురువారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అంబేద్కర్ విగ్రహం వద్ద సీపీఎం నాయకులు నిరసన వ్యక్తం చేశారు. బిజెపి పాలిత రాష్ట్రాలు నీట్ పరీక్ష రాసిన విద్యార్థుల భవిష్యత్‌తో చెలగాటమాడుతున్నాయని కేంద్ర విద్యాశాఖ అధికారులు బిజెపి నాయకులతో కుమ్మక్కై కుంభకోణం చేశారని ఆమె ఆరోపించారు. గుజరాత్, బీహార్ రాష్ట్రాల్లో నీట్ పేపర్ లీకేజ్ జరిగి కోట్ల రుపాయలు చేతులు మారాయని సుప్రీంకోర్టు జడ్జీతో న్యాయ విచారణ జరిపించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కడమంచి యాదగిరి, కొయ్యడ చంద్రమోహన్, ఆర్.శ్రీనివాస్, జి.నాగమణి, కె.నీరజరెడ్డి, ఆర్.నరసింహ్మా, లక్ష్మి, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి ఒక్కరూ యోగా జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలి

**సిద్దిపేట రూరల్, జూన్ 20, ప్రభాతవార్త :** హార్ట్ ఫుల్ నెస్ యోగా అండ్ మెడిటేషన్ సంస్థ ద్వారా యోగా దినోత్సవం పురస్కరించుకొని గురువారం సాయంత్రం బాలికల ఉన్నత పాఠశాలలో ఆసనాలు, ప్రాణాయామం, పిల్లల మేధాశక్తిని పెంచడానికి బ్రేటర్ మైండ్స్ ఎక్సర్‌సైజ్ నేర్పించారు. ఈ సందర్భం గా హార్ట్‌ఫుల్ నెస్ సంస్థ జోనల్ కో-ఆర్డినేటర్ స్వరూపరాణి మాట్లాడుతూ ప్రతి రోజు యోగ చేయడం వల్ల మానసికంగా శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. యోగా ట్రేనర్ వడ్డేపల్లి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి

**విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉన్నత భవిష్యత్తు**
**రూ.2కోట్లతో నిర్మించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల అదనపు గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి**



కళాశాల అదనపు గదులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**తాండూరు, జూన్ 19, ప్రభాతవార్త :** విద్యాభివృద్దికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహార్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల అభివృద్ధి, మౌళిక సదుపాయాల ఏర్పాటుకు కోట్లాధి నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు. తాండూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రూ.2కోట్ల నిధులతో నిర్మించిన అదనపు తరగతి గదులను ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి, అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంబించారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. అదేవిదంగా పట్టణంలోని 7వ వార్డు, ఎన్‌టీఆర్ కాలనీలో రూ.25లక్షల వ్యయంతో నిర్మించిన అంగన్వాడి భవనం, డ్వాక్రా భవనాలను ఎమ్మెల్యే ప్రారంబించారు. ఈ సందర్బంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యాక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యాభివృద్దికి కోట్లాధినిధులు మంజూరు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పోరేట్ స్థాయిలో తీర్చిదిద్దేందుకు ప్రత్యేక నిధులు మంజూరు చేస్తుందని అన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో మౌళిక సదుపాయాల ఏర్పాటుకు కృషి చేస్తుందని తెలిపారు. విద్యార్థులు కూడా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అధ్యాపకులు తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యార్థులకు చక్కటి విద్యాబోధన అందించాలని సూచించారు. తాండూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మంచి పేరు ఉందని, ఎన్నో ఏళ్ళుగా కళాశాలలో చదువుకున్న ఎంతో మంది వివిద ఉన్నత హోదాలలో కొనసాగారని గుర్తు చేశారు. కళాశాల అభివృద్దికి, మౌళిక సదుపాయాల ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం కళాశాలలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి నులిపురుగుల మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న, ఇంటర్ బోర్డు అధికారులు జయప్రద, శంకర్‌నాయక్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, ఆయా వార్డు కౌన్సిలర్లు విజయాదేవి, మమత, కౌన్సిలర్లు నీరజా, ప్రవీణ్‌గౌడ్, బోయ రవి, వెంకన్నగౌడ్ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్‌కుమార్, అబ్దుల్ రావూఫ్, పట్లోళ్ల బాల్‌రెడ్డి, బంటు వేణుగోపాల్, కళాశాల ప్రిన్సిపాల్ రాజమోహన్, కళాశాల అధ్యాపకులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులూం

**లక్షలరూపాయాల్లో ఫీజులు వసూలు.. పుస్తకాల అమ్మకాలకు తెగబడిన ప్రైవేట్ పాఠశాలలు**
**జీవోను తుంగలో తొక్కిన యాజమాన్యం.. పట్టించుకోని ప్రభుత్వ అధికారులు**
**మొయినాబాద్ ప్రైవేట్ పాఠశాలల్లో వెలుగు చూస్తున్న వైనం**



**మొయినాబాద్, జూన్ 20, ప్రభాతవార్త :** మొయినాబాద్ మండలంలోని ప్రతి ఒక్క ప్రైవేట్ పాఠశాలలో ఇష్టాను సారంగా ప్రభుత్వ విధానాలను ప్రభుత్వ ఆంక్షలు బేఖాతరు చేస్తూ జీవో 1 ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాల అమ్మకాల జోరు ఎవరు ఆపలేకపోతున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుం దనే ఆశతో విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు వారి యొక్క జీవన సంపాదన నుంచి ఒక పూట తిన్నా మరోపూట ఉపవాసం ఉన్నా విద్యార్థులకు మంచి భవి ష్యత్తు మంచి నాణ్యమైన విద్యను అందించాలని వాళ్ల శక్తికి మించి ప్రైవేటు పాఠశాలల్లో వారి పిల్లల్ని జాయిన్ చేస్తున్నారు. లక్షల వేల రూపాయలను లెక్క చేయకుండా విద్యను అందించాలని తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశా లలో చేర్పి స్తుంటే పరిమితుల గురించి ఫీజులు ఉన్న వాటిని కట్టడానికి సిద్ధమవుతున్నారు. కానీ అదే పాఠశాలలో పాఠ్యపుస్తకాలను అమ్మకాలు జరపడం విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు ఇంకా గద్దిబండల మారిం ది. పాఠశాలలో ఎట్టిపరిస్థితుల్లో పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ టై బెల్ట్ బ్యాచెస్ అమ్మకాలు జరపకుండదం టూ ప్రభుత్వ నిబంధనలో జీవో 1ను తీసుకువచ్చింది. ఇది అమలులో ఉన్నప్ప టికీ దీన్ని అధికారుల అండదండలతో విద్యా వ్యవస్థ అధికారులతో ప్రైవేట్ యా జమాన్యాలు కుమ్మకై ఈ కథంతా నడిపిస్తున్నట్లు తల్లిదండ్రులు అంటున్న మాటలు. పాఠశాలలో ఫీజులు కట్టడడమే మాకు గుదిబండ సమస్యలుగా మారిందని తప్పదంటూ తీస్తుంటే పాఠశాలల్లో పాఠపుస్తకాలకు సపరే టుగా వేల రూపాయల బిల్లులు వసూలు చేస్తున్నట్లు ఆరోపిస్తున్నారు. ఇందేంటి అని ప్రశ్ని స్తే సమాధానం ఇవ్వకపోవడంతో పాటు మీ ఇష్టం ఇక్కడ కాకపోతే బయ ట పాఠ్యపుస్తకాలు మా పాఠశాలలోకి అనుమ తించమని పాఠశాలల యాజమాన్యాలు తేగేసి చెప్తున్నారు. ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు ఇంత బరితెగించి పాఠ్యపుస్తకాలను అమ్మకాలు జరుపుతుంటే మండలంలోని జిల్లాలో విద్యావ్యవస్థ అధికారులు ఉన్నరా? ఒకవేళ ఉంటే వారు ఏరి ఎక్కడకనిపిం చడంలేదు. ఎప్పుడు చర్యలు తీసుకున్న దాఖలాలు లేదు. ప్రైవేట్ పాఠశాలలపై కనీసం ఇప్పటివరకు తనిఖీలు నిర్వహించినటు వంటి దాఖలాలు లేవు. జిల్లా విద్యా వ్యవస్థ కాని మండల విద్యావ్యవస్థకాని తనిఖీలు చేసినట్లు దాఖలాలు లేవు. అసలు ఇష్టానుసారంగా వచ్చిన వారు నచ్చినట్లు పాఠశాలలు పెట్టు కోవడానికి అనుమతులు ఎలా వస్తున్నాయి. ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులను ఖైదీలుగా బంధించినట్లు అద్దె భవనాల్లో లేదా అద్దె కోసం నిర్మించినట్లు భవనా లను నిర్మించి స్కూళ్లను నడిపిస్తున్నారు. పాఠశాలలకు కనీసం ప్లేగ్రౌండ్, కనీసం సంవత్సరంలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించాలన్న లేదా కనీసం ప్రతిరోజు ఉదయాన్నే పాఠశాలల్లో రాష్ట్ర గీతాన్ని కనీసం జాతీయ గీతా న్ని ఆలపించడానికి కూడా కనీస స్థలములేక ప్రైవేట్ పాఠశాలలకు అనుమతులు ఎలా వస్తున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలు జీవో 1ను తుంగలో తొక్కి వేలల్లో ఆర్జిస్తున్న యాజమాన్యాలపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని లేదంటే విద్యార్థుల తల్లిదం డ్రులను కలుపుకుని పెద్ద ఎత్తున ఉద్యమించాల్సి ఉంటుందంటూ ఇటు ఏబీవీపి ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల విద్యావ్యవస్థ అధికారుల ఆ కార్యాలయాలను ముట్టడించే పరిస్థితి తీసుకురావద్దని హెచ్చరిస్తున్నారు.

### టి.పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల నిర్వహణకు
## పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి
**జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్**

సిద్దిపేట, ప్రభాతవార్త తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్, డివిజ నల్ అకౌంట్ ఆఫీసర్ పరీక్షలకు జిల్లాలో పకడ్బంధీగా ఏర్పాట్లు చేయా లని జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్ అధికారులను అదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో గురువారం హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్, డివిజనల్ అకౌంట్ ఆఫీసర్ పరీక్షల నిర్వహణపై అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధ్వర్యంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ గ్రేడ్-2 పరీక్ష ఈనెల 24 నుంచి 29 వరకు డివిజనల్ అకౌంట్ ఆఫీసర్ పరీక్ష జూన్ 30 నుంచి జూలై 4 వరకు పూర్తిగా కంప్యూటర్ బేస్డ్ ఎక్సమ్ రోజు రెండు సెక్షన్ల వారిగా ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహణ జరుగుతుందన్నారు. జిల్లాలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ 3296 మంది డివిజనల్ అకౌంట్ ఆఫీసర్1250 మంది అభ్యర్థులు 2 సెంటర్లలో పరీక్షలు రాసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసి వేయించాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (ఏఆర్) సుభాష్‌చంద్రబోస్, అయా సెంటర్ల కళాశాల ప్రిన్సిపాళ్లు, విపి రాజు, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### విద్యుత్ శాఖ అధికారుల తీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం

**పెద్దశంకరంపేట, జూన్ 20 ప్రభాతవార్త:** విద్యుత్ శాఖ అధికారుల తీరుపై నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు తమ పని తీరును మెరుగపరుచుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. గురువారం ఎంపీపీ జంగం శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వ హించిన మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి పాల్గొ న్నారు. ఈ సమావేశంలో ఆయా శాఖల అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు. ముఖ్యంగా మండల విద్యుత్ అధికారుల తీరుపై ఎమ్మెల్యే సంజీవరెడ్డి అసహనం వ్యక్తం చేశారు. గతంలో విద్యుత్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో గుర్తించిన సమస్య లను ఇప్పటికీ పరిష్కరించకపోవడంపై మండిపడ్డారు. విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ శంకర్‌కు మెమో జారీ చేయాలని అధికారులకు సూచిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాముఖ్యత ఇస్తుందని తెలిపారు. పార్టీలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.

### రైతులను సన్మానించిన ఎపిజివిబి అధికారులు

**జగదేవ్‌పూర్, జూన్ 20 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన పలువురు రైతులను జగదేవ్‌పూర్ మండల ఏపిజివిబి బ్యాంకు అధికారులు గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా ఏపిజివిబి బ్యాంకు మేనేజర్ పి.లావణ్య మాట్లాడుతూ గ్రామంలోని పలువురు రైతులు పంట రుణాలను తీసుకొని ప్రతి సంవత్సరం విధిగా వడ్డీలు కడుతూ తమ ఖాతాలను రెగ్యులర్‌గా రెన్యువల్ చేసుకోవడం జరుగుతుందని, అలాంటి రైతులు అందరికీ ఈరోజు తమ బ్యాంకు ద్వారా శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకొని సకాలంలో తిరిగి చెల్లించినట్లయితే ముున్ముందు ఎక్కువ మొత్తంలో రుణాలు పొందే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది చరణ్, లక్ష్మణ్, బస్వాపూర్ బ్యాంక్ మిత్ర మాసపాక శకుంతల, గ్రామ మాజీ సర్పంచ్ మాసపాక యాదగిరి, రైతులు గుండ ప్రభాకర్‌రెడ్డి, రాజిరెడ్డి, బస్వరాజు లక్ష్మయ్య, నర్సయ్య, ఆలేటి మల్లారెడ్డి, సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

### పక్షం రోజులుగా జాడలేని భగీరథ నీరు

**-క్షేత్రస్థాయిలో కరువైన అధికారుల పర్యవేక్షణ**
**-తండా వాసుల గొంతులు తడార్చేదెప్పుడు**

**అల్లాదుర్గం, జూన్ 20, ప్రభాతవార్త:** పక్షం రోజులుగా ఆ తండా వాసులకు తాగునీరు సరఫరా కాకున్నా పట్టించుకునే వారు కరువ య్యారు. క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ కరువవడంతో గిరి జనులు తాగునీటి కోసం పక్షం రోజులుగా అల్లాడుతున్నారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే...మండల పరిధిలోని ముప్పారం తండాకు గత పక్షం రోజులుగా మిషన్ భగీరథ నీరు సరఫరా కావడం లేదు. తండాకు నీరు సరఫరా కాకపోవడంతో తమ గొంతులు ఎండుకుపోతున్నాయని, నీటి ఎద్దడిని తీర్చాలని తండా వాసులు గొంతెండేలా మొరపెట్టుకుంటున్నా పట్టించుకునే వారు కరువయ్యారని తండా వాసులు అందోళన వ్యక్తం చేస్తున్నారు. తండాలో భగీరథ నీరు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు ఆగిపోతాయో తెలియని దుస్థితి దాపురించిందని తండా వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తండాకు ప్రతి నిత్యం భగీరథ నీరు సరఫరా అయ్యేలా చూడాలని తండా వాసులు డిమాండ్ చేస్తున్నారు.

### ప్రారంభం కాని విద్యార్థుల ప్రత్యేక బస్సు

**చిన్నశంకరంపేట, జూన్ 20, ప్రభాతవార్త:** విద్యార్థులు సౌకర్యార్థం గతంలో అధికారులు ప్రత్యేక బస్సును నడిపించారు. పాఠశాలలు ప్రారంభమై పది రోజులు గడుస్తున్న బస్సు రాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో రామాయంపేట నుండి ఖాజాపూర్, రామాయపల్లి, శాలిపేట, వెంకట్రావ్‌పల్లి, చెన్నాయపల్లి, మడూర్, సంగాయపల్లి, గవ్వలపల్లి మీదుగా చిన్నశంకరంపేటలోని జడ్పీ ఉన్నత పాఠశాల, ఆదర్శ పాఠశాల, కళాశాలకు వెళ్ల దానికి ప్రత్యేక బస్సు నడిచేది. ఈ బస్సు నడిచినంత కాలం విద్యార్థులు సమ యానికి పాఠశాలకు చేరుకునేవారు. ఈ బస్సులోని విద్యార్థులను చిన్నశంకరం పేటలో దింపాక రుద్రారం, చందపంపేట, దరిపల్లికి వెల్లి విద్యార్థులను తీసుకు వచ్చి తిరిగి చిన్నశంకరంపేటలో దింపేవారు. పాఠశాల సమయానుసారం రెండు పూటల బస్సు నడిచేది. బస్సు రాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారు. ప్రయాణ ఖర్చులు పెరిగిపోతున్నాయని అధికారులు చోరవతీసు కోవాలని ఆయా గ్రామాల విద్యార్థులు, తల్లి దండ్రులు కోరుతున్నారు. బస్సు నడపక పోతే రాస్తారోకో చేస్తామని విద్యార్థులు తెలిపారు. ఈ విషయమై ఆర్టీసీ డిప్యూటీ మేనేజర్ విరబాబును వివరణ కోరగా సోమవారం బస్సు ప్రారంబించేలా చర్యలు తీసుకుంటామని, సిబ్బంది కొరత వల్లే బస్సు నడపలేక పోయామన్నారు.

### కారు ఢీకొని విద్యార్థి దుర్మరణం

**ములుగు, జూన్ 20 (ప్రభాతవార్త):** కారు ఢీకొని విద్యార్థి మృతి చెందిన సంఘటన ములుగు రాజీవ్ రహదారిపై గురువారం జరిగింది. ఎస్ఐ విజయ్‌కుమార్ కథనం ప్రకారం ములుగుకు చెందిన తన్నీరు ఎల్లం(16) ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. గురువారం ఉదయం 9.30 గంటలకు కళాశాలకు వెళ్తున్నానని ఇంట్లో చెప్పి నడుచుకుంటూ బయలు దేరాడు. ఎల్లం రోడ్డుకు ఎడమవైపు మట్టి దారిలో నడుచుకుంటూ వెళ్తుండగా తహసీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకోగానే సిద్దిపేటనుండి అతివేగంగా వచ్చిన హుందాయ్ ఐ10 కారు(ఏపి28 డిసి7227) ఎల్లంను ఢీకొంది. దీంతో ఎల్లం తలకు, కాళ్లు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందు కున్న 108 అంబులెన్స్‌లో గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా అతడి పరిస్థితి విషమంగా ఉండడం తో గాంధీ ఆసుపత్రికి తరలించాలని వైద్యులు సూచించారు. దీంతో ఎల్లం తల్లిదండ్రులు లక్ష్మక్కపల్లిలో గల ఆర్‌విఎం ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కారు డ్రైవర్ జగిత్యాల మండలం తక్కెళ్ళపల్లి గ్రామానికి చెందిన ముప్పారపు చంద్రశేఖర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



బేగంపేట్ ఎయిర్‌పోర్టులో కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి మరియు బండి సంజయ్‌లను గురువారం కలిసి స్వాగతం పలికి వారికి పుష్పగుచ్ఛ అందిస్తున్న చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం

## హైదరాబాద్ నుంచి కౌలాలంపూర్ వెళ్తున్న విమానానికి తప్పిన ముప్పు

**టేక్ అప్ అయిన 15 నిమిషాల్లోనే తిరిగి లాండింగ్ అయిన విమానం ..విమానంలో 130 మంది ప్రయాణికులు సురక్షితం**

**శంషాబాద్, జూన్ 20, ప్రభాతవార్త :** హైదరాబాద్ నుంచి కౌలాలంపూర్ బయలుదేరిన విమానంలో మంటలు చెలరేగడంతో ఫైలట్ వెంటనే అప్రమత్తమై ఆ విమానాన్ని తిరిగి శంషాబాద్ ఎయిర్ పోర్టులో ల్యాండింగ్ చేశారు. మలేషియా ఎయిర్ వేస్‌కు చెందిన విమా నం బుధవారం అర్ధరాత్రి తర్వాత శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి కౌలాలంపూర్ బయలుదేరింది. విమానం టేకప్ అయిన కొద్దిసేపటికి కుడివైపు ఇంజన్లో మంటలు చెలరేగడాన్ని గమనించిన ఫైలట్ అప్రమత్తమై వెంటనే విమానాన్ని ల్యాండ్ చేయడానికి ఏటిసి అధికారులను అనుమతి కోరారు. పరిస్థితి గమనించిన ఏటిస అధికా రులు అత్యవసరంగా ల్యాండ్ చేయడానికి అనుమతి ఇవ్వడంతో విమా నం తిరిగి సురక్షితంగా ల్యాండ్ అయింది. దీంతో అందులో ఉన్న ప్రయాణికులు రైల్వే అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాద సమ యంలో విమానంలో సిబ్బందితోపాటు 130 మంది ఉన్నట్లు తెలిసిం ది. మొత్తానికి విమానం సురక్షితంగా ల్యాండ్ అయ్యి అందరూ క్షేమం గా ఉండడంతో ప్రయాణికులందరూ ఊపిరి పీల్చుకున్నారు.

### మాదిగ చలో వరంగల్ మాదిగల ఆత్మగౌరవ కవాతు విజయవంత చేయాలి : పోతుగంటి కృష్ణ మాదిగ

**తలకొండపల్లి, జూన్ 20, ప్రభాతవార్త :** కల్వకుర్తి నియోజకవర్గ స్థాయి సమావేశం తలకొండపల్లి మండల కేంద్రం దేవకి గార్డెన్లో గౌరవ శ్రీ మందకృష్ణమాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల కార్యక్రమం ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి కృష్ణ మాదగి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ల నరసింహ మాదిగ హాజరై మాట్లాడుతూ వచ్చే నెల జూలై 7న మన ఆత్మగౌరవ పథకానికి దండోరా జెండావిష్కరణలు చేస్తున్నాం. అయితే ప్రతి గ్రామంలో జెండా విష్కరణ చేస్తున్నామని అదే గ్రామంలో ప్రతి సంవత్సరం జెండా విష్కరణ చేస్తున్న మాట వాస్తవమే కానీ ఇప్పటివరకు జెండావిష్కరణలో చేయని గ్రామాల్లో మాత్రం జెండా నిర్మాణం చేసి జెండా ఎగిరే విధంగా ఆ గ్రామ అధ్యక్షుడు బాధ్యత తీసుకోవాలన్నారు. అందువల్ల ప్రతి సంవత్సరం జెండావిష్కరణ చేసే గ్రామాల్లో ఎలాగో జెండా కార్యక్రమాలు జరుగుతాన్నాయి. మండల పరిధిలోని ప్రతి గ్రామంలో సందర్శించి ఎక్కడెక్కడ జెండావిష్కరణ జరిగాయో ఇప్పటివరకు జరగని గ్రామాలను గుర్తించండి గుర్తించి ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ కమిటీని జెండా నిర్మాణాన్ని ఆత్మగౌరవ కవాతు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా జూలై 7న వరంగల్ లో జరిగే మాదిగల ఆత్మగౌరవ కవాతు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల వారికి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి కృష్ణమాదిగ ఎమ్మార్పీఎస్‌జిల్లా ఉపాధ్యక్షులు తుడుం కిరణ్ మాదిగ ఎంఎస్ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి శ్రీకాంత్ మాదిగ ఎంఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి స్పర్జన్‌రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రామచంద్రయ్య మాదిగ విజయ్ చంద్ర మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ నాయకులు సంతోష్ మాదిగ నారాయణమాదిగ ప్రహ్లాద్ మాదిగ గిరి మాదిగ కృష్ణమాదిగ ఉపేందర్ మాదిగ శ్రీకాంత్ మాదిగ ప్రవీణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులు మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి

**ఘట్‌కేసర్, జూన్ 20, ప్రభాతవార్త:** విద్యార్థులు మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి క్రమశిక్షణతో చదువుకోవాలని ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ సైదులు అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలోని హోలీఫెయిత్ హైస్కూల్‌లో గురువారం ఘట్‌కేసర్ పోలీసులు యాంటీ డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ సైదులు మాట్లాడుతూ విద్యార్థులు గుట్కా, ఖనీ, గంజాయి, జర్ద వంటి పదార్థాలు వేసుకోవద్దరని ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. ఎవరైనా చెడువ్యసనాపై తెలిపితే టీచర్‌కు తెలియజేయాలని టీచర్లు తెలియజేసిన పాఠ్యాంశాలను శ్రద్ధగా పాటించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ రాముునాయక్, స్కూల్ కరస్పాండెంటెంట్ దర్గ జితేందర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

### విద్యార్థులు చేతి పరిశుభ్రతను పాటించాలి

**ఘట్‌కేసర్, జూన్ 20, ప్రభాతవార్త:** విద్యార్థులు చేతుల పరిశుభ్రత పాటించడం ద్వారా రోగాలను నివారించవచ్చని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం ఆమె విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులను వేశారు. విద్యార్థులు తరచుగా చేతులను శుభ్రం చేసుకోవాలని అపరిశుభ్రంగా ఉంటే చేతి వేళ్ల ద్వారా క్రిములు కడుపులో చేరి నులిపురుగులు ఏర్పడుతాయని ఆమె పేర్కొన్నారు. విద్యార్థులు విద్యతో పాటు తమ ఆరోగ్యంపై కూడా శ్రద్ధ వహించాలని వైద్యులు, టీచర్లు సూచించిన విధంగా నులిపురుగుల మందులను వేసుకోవాలని ఆమె సూచించారు. మున్సిపల్ కమీషనర్ సాబేర్‌అలీ, ప్రధానోపాధ్యాయురాలు విజయ, టీచర్లు పాల్గొన్నారు.

### వరిధాన్యం మద్దతు ధర పెంపుపై హర్షం

**ఘట్‌కేసర్, జూన్ 20, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి రైతుకు వరిధాన్యం మద్దతు ధరను రూ.2,300లకు పెంచడం పట్ల ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఘట్‌కేసర్ మండల పరిషత కార్యాలయంలోని తన చాంబర్‌లో గురువారం ఆయన మాట్లా డుతూ రైతులకు ప్రదానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం 14 రకాల పంటలకు కనీస మద్దతు ధరను పెంచిందన్నారు. వరికి రూ.117 రుపాయల పెంచడంతో మద్దతు ధర క్వింటాళ్ దర రూ.2,300లకు చేరిందని తెలిపారు. వరితో పాటు రాగి, మొక్క జొన్న, జొన్నపంటలకు మద్దతు ధర పెంచినట్లు కేంద్ర సమాచార, ప్రసారశాఖ మంత్రి అశ్వినీవైష్ణవ్ వెల్లడించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 65 సంవత్సరాలు పాలించి రూ.1.200లు ఉన్న ఎంఎస్ పీని మోడీ రూ.2,300లకు పెంచారని రైతుల శ్రేయస్సు కోసం బిజెపి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

### ఘనంగా మ్యాక్స్ కిడ్స్ ఫెస్టివల్

గ్లోబల్ ఫ్యాషన్ రంగానికి మార్గదర్శకత్వం వహిస్తూ 2024 వేసవికి దాని ప్రసిద్ధ మాక్స్ ఫెస్టివల్ ప్రచారాన్ని సగర్వంగా మ్యాక్ ఫ్యాషన్ ఆవిష్కరించింది. 14 సంవత్సరాల క్రితం ప్రారంభిం చినప్పటి నుంచి దేశవ్యాప్తంగా కుటుంబాలు అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఒక ప్రతిష్టాత్మక కార్యక్రమంగా మ్యాక్స్ కిడ్స్ ఫెస్టివల్ ఎదిగింది. దేశంలోని ప్రతి ఒక్కరికీ అత్యంత ఇష్టమైన ఫ్యాషన్ బ్రాండ్‌గా మ్యాక్స్ స్థానాన్ని బలోపేతం చేయడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది.